క్లుప్తంగా

డైరీ ఆవిష్కరణ



ములుగు: తెలంగాణ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం డైరీని కలెక్టర్ కృష్ణ ఆదిత్య గురువారం జిల్లాకేంద్రంలోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై చర్చించారు. ప్రతి రోజు ములుగు-వెలుగులో అటెండెన్స్ యాప్ ఖచ్చితంగా వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షురాలు వాంకుడోతు జ్యోతి, ప్రధాన కార్యదర్శి తాడిచర్ల రవి, కార్యవర్గ సభ్యులు పత్తి న టరాజ్, డోలి ప్రశాంత్, మహమూద్ పాల్గొన్నారు.

క్యాలెండర్..



ఎస్ఎస్ తాడ్వాయి: మేడారంలోని ఎండోమెంట్ కార్యాలయంలో సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం క్యాలెండర్‌ను ఈఓ రాజేంద్రం, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల చిత్రాలతో క్యాలెండర్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. సూపరింటెండెంట్ క్రాంతికుమార్, సమ్మక్క సారలమ్మ పూజారులు పాల్గొన్నారు.

నియామకం



మంగపేట: మాలమహానాడు మండల కమిటీ అధ్యక్షుడిగా మైప లాలయ్యను నియమించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు సుకుమార్ నియామకం పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లాలయ్య మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు, మాజీ మండల అధ్యక్షుడు సంపత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షుడు తాలూకా సంపత్, మండల అధికార ప్రతినిధి మురుకుట్ల నరేందర్, నారా దిలీప్, బేత వెంకటేష్, చెన్నూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతకు సన్మానం



ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన కాశ్ల రామకృష్ణ 13 సార్లు రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఖాజాపాషా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో రామకృష్ణను ఘనంగా సన్మానించారు. అనంతరం ఖాజా మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వ్యక్తులకు జిల్లాని బ్లడ్ బ్యాంక్ గ్రూపు, అందులోని సభ్యులు వేలాది మందికి రక్తదానం చేశారన్నారు. వాట్సప్ గ్రూపుద్వారా రక్తం కోసం ఇబ్బందులు పడుతున్న వారి వివరాలను ఆ గ్రూపులో పోస్ట్ చేయడంతో వెంటనే స్పందించి రక్తదానం చేయడం ఈ గ్రూపు సభ్యుల లక్ష్యం అన్నారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిలాని బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు సయ్యద్ వహీద్, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ మురళి, స్టాఫ్ నర్సు నిర్మల పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కళాశాలలో పలు సబ్జెక్టులు బోధించుటకు పార్ట్ టైం ప్రతిపాదికన ఎస్టీ మహిళా ఉపాధ్యాయినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లలితాదేవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5 నుంచి 10వ తరగతి వరకు ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సోషల్, ఆంగ్లం, గణితం సబ్జెక్టులు బోధించుటకు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో డిగ్రీ, పీజీ, బీఎడ్ అర్హత కలిగిన ఎస్టీ ఉపాధ్యాయినులకు మాత్రమే అవకాశం ఉన్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థునులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని ఈ నెల 21న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే డెమోకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

నర్సింహసాగర్‌లో కంటి అద్దాలు అందజేస్తున్న విపిన్



ఏటూరునాగారం: కంటి వెలుగు శిబిరంలో డీఎంహెచ్ఓ అప్పయ్య



వాజేడు: రీడింగ్ అద్దాలు ఇస్తున్న అధికారులు





ఏటూరునాగారం: కంటి పరీక్షలు చేస్తున్న ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ భాగ్యశ్రీ

కంటి పరీక్షలు చేయించుకోవాలి

మంగపేట: కంటి వెలుగు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లెం నరేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య పరీక్షల శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్, మండల స్పెషలాఫీసర్ తుల రవితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా కంటి చూపు సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ప్రతీ ఒక్కరికి కంటి అద్దాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన 80 ఏళ్లకు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్‌కుమార్ ప్రారంభించారు. బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో అకినేపల్లిమల్లారంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ వత్సవాయి శ్రీధర్ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మాలోత్ హీరూ, రూప్‌సింగ్, రవికుమార్, శ్రావణ్, వైద్యాధికారి అల్లెం నరేష్, స్వప్నిత, ప్రేమ్‌సింగ్, నర్సింగరావు, సీహెచ్ఓ సత్యవతి, పీహెచ్ఎన్ శైలజ, అబ్బాస్, హెచ్‌వీ గంగా, రాంబాయి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఆయా పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ వాణిశ్రీ, అధికారులు

ఎస్ఎస్ తాడ్వాయి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి పరీక్షల శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్, వైద్యాధికారులు ఆడెపు చిరంజీవి, రణధీర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పాయం రమణ అన్నారు. గురువారం మండల పరిధిలోని వీఆర్‌కెపురం, తిప్పాపురం పంచాయతీల్లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సత్యం, పూనెం శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారి అరవింద రెడ్డి, తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ హరినాథ్, ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ, తదితరులు ఉన్నారు.

వాజేడు: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మండల పరిధిలోని నాగారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, ఎంపీపీ శ్యామల శారద, జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, తహసీల్దార్ గూడూరు లక్ష్మణ్, ఎంపీడీఓ విజయ, వైద్యాధికారి కొమరం మహేందర్ గురువారం ప్రారంభించారు. మొత్తం 70 మందికి పరీక్షలు నిర్వహించి 24 మందికి రీడింగ్ గ్లాస్‌లను అందించారు. 15 మందికి ప్రిస్ క్రైబ్డ్ గ్లాసెస్ అవసరమవగా వాటికోసం ఆర్డర్ చేశారు. కాగా, ఈ ప్రిస్ క్రైబ్డ్ గ్లాసెస్ వారం నుంచి రెండు వారాల్లో వచ్చే అవకాశం ఉన్నట్లు వైద్యాధికారి మహేందర్ తెలిపారు. 26 మందికి కంటి సమస్యలపై సర్జరీలు అవసరమవగా వారికి త్వరలోనే సర్జరీలను ఉన్నతాధికారుల ఆదేశానుసారం చేయించనున్నట్లు తెలిపారు.



మంగపేటలో..

మొదటి రోజు అంతంత మాత్రమే

ఏటూరునాగారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరానికి ప్రజలు ఆసక్తి చూపడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టకపోవడంతో శిబిరంలో గురువారం మొదటి రోజు ప్రజలు అంతంత మాత్రమే కనిపించారు. మండలంలోని కొండాయి, చెల్పాక గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీడీఓ కుమార్, స్థానిక సర్పంచ్‌లు కాక వెంకటేశ్వర్లు, సుమతి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ.. ప్రతి రోజు 130 మంది వ్యాధిగ్రస్తులను పరీక్ష చేయాల్సి ఉందని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. మందులు, అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కొండాయిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ఇరుకుగా ఉండడంతో ప్రజలు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా పరీక్ష చేసే బోర్డుల వద్ద ఎలాంటి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో పరీక్ష చేసే అఫ్తాల్మిక్ అసిస్టెంట్‌లు శ్రమించాల్సి వచ్చింది.



వాజేడులో..



వెంకటాపురం(కె)లో..

నిరుపేదల గుడిసెలకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

ములుగు రూరల్(గోవిందరావుపేట): ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం పస్రా పంచాయతీ పరిధిలో గుడిసెవాసులతో మాట్లాడారు. పేదలు గుడిసెల వేసుకున్న భూమికి అక్రమ పత్రాలు చూపుతూ భూస్వాములు కోర్టు స్టేఆర్డర్లు తెచ్చుకుంటున్నారని అన్నారు. నిరుపేదలపై పోలీసు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. భూస్వాముల కబ్జాలో ఉన్న భూమిని ప్రభుత్వ భూమిగా సర్వేలు నిర్వహించి కలెక్టర్ తహసీల్దార్‌కు అప్పగించారని అన్నారు. గుడిసెల వాసులకు పట్టాలు ఇచ్చేంత వరకు సీపీఎం పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. నాయకులు నోదిళ్ల చిట్టిబాబు, రమేశ్, పోషాలు, సువర్ణ, శారద, రాజు, రాజేశ్వరి, మురళి ఉన్నారు.

రెవెన్యూ సదస్సు



దరఖాస్తులు స్వీకరిస్తున్న మల్లేశ్వర్‌రావు

మంగపేట: మండలంలో నెలకొన్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. ఈ మేరకు మండలంలోని, తొండ్యాలలక్ష్మీపురంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, మల్లూరులో ఆర్ఐ కుమారస్వామి గురువారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. వివిధ రకాల భూసమస్యలపై దరఖాస్తులను బాధిత రైతుల నుంచి స్వీకరించినట్లు తెలిపారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వెంకటాపురం(ఎం): రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం అండగా నిలుస్తుందని ఎంపీపీ రజిత, జెడ్పీటీసీ గై రుద్రమాదేవి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని చెక్కులను అందజేశారు. మాలవాడకు చెందిన సౌజన్యకు రూ.20,000, రామానుజాపూర్‌కు చెందిన జనార్దన్ రెడ్డికు రూ.1,50,000, చెంచుకాలనికి చెందిన రాజారానికి రూ.40,000, గుంటూరుపల్లికి చెందిన కమలాకర్‌కు రూ.25,000 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంపీటీసీ అనిత వీరమల్లుగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్ర భద్రయ్య, మాజీ ఎంపీటీసీ దగ్గు ప్రభాకర్ రావు, నారాయణపూర్ మాజీ సర్పంచ్ భాషవేణి జ్ఞానేందర్, లబ్ధిదారుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

చిట్యాల: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీపూర్‌తండా, దూత్‌పల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని కుమ్మరిపల్లి, ఒడితల గ్రామాలలో కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ సమ్మయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎర్రబెల్లి సాంబలక్ష్మీ భద్రయ్య, జవహర్‌లాల్ నాయక్, పులి వెంకటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు జంబుల తిరుపతి పాల్గొన్నారు.



సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

వాహన తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై అశోక్

వెంకటపురం(కె): మండల పరిధిలోని అంకన్నగూడెం వద్ద ప్రధాన రహదారిపై ఎస్సై అశోక్ వాహనాల తనిఖీ నిర్వహించారు. చర్ల, వాజేడు, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి వచ్చి పోయో వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితంగా వ్యక్తులను విచారించి వదిలేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీ..

ఇద్దరి పరిస్థితి విషమం

ములుగు రూరల్: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొన్న సంఘటన ములుగు -జంగాపల్లి మధ్యలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన యాట కుమారస్వామి, గుండబోయిన చంద్రమౌళిలు జిల్లా కేంద్రంలో పనులు ముగించుకొని స్వగ్రామానికి బయలుదేరారు. ఇదే క్రమంలో బరిగాలనిపల్లి గ్రామానికి చెందిన పసుల కృష్ణాకర్ జంగాలపల్లి నుంచి ములుగు వైపుగా రాంగ్ రూట్‌లో వస్తూ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో యాట కుమారస్వామి తలకు బలమైన గాయం జరుగడంతో అపస్మారక స్థితికి వెళ్లి పోయాడు. కృష్ణాకర్, చంద్రమౌళికి గాయాలైయ్యాయి. వారిని స్థానికులు 108కు సమాచారం అందించి ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం యాట కుమారస్వామి, పసుల కృష్ణాకర్‌లను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చిన్నకోడెపాకను మండలంగా ప్రకటించాలి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని చిన్నకోడెపాకను నూతన మండలంగా ప్రకటించాలని కోరుతూ తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన ఫెడరేషన్ కేయూ ఇన్‌చార్జ్ బొట్ల మనోహర్ మాట్లాడుతూ.. రేగొండ మండలంలో అతిపెద్ద రెవెన్యూ గ్రామమైన చిన్నకోడెపాకను నూతన మండలంగా ప్రకటించకపోవడం సరైంది కాదన్నారు. మండలానికి కావల్సిన అన్ని సౌకర్యాలున్నాయని ఇప్పటికైనా అధికారులు పునరాలోచించాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాలుగా గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సైతం అందించామన్నారు. కానీ నూతన మండలంగా ప్రకటించకుండా మరో గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, గణేష్, దిలీప్, గణేష్, శ్రీకాంత్, వంశీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న చిన్నకోడెపాక గ్రామస్తులు

నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

మల్హర్: బొగ్గు సేకరణలో భాగంగా తాడిచర్ల, కాపురం గ్రామంలో భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు తాడిచర్ల ఓపెన్‌కాస్ట్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేశ్ కోరారు. ఈ మేరకు మండలంలోని తాడిచర్ల ఏఎమ్మార్ కార్యాలయంలో పీఆర్ఓ మల్లేష్‌కు భూ నిర్వాసితుల సంఘం నాయకులు గురువారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉపరితల బొగ్గు గనిలో చివరి గుంట వరకు భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్నారు. సంబంధిత నిర్వాసిత కుటుంబాల్లో ఉద్యోగం చేసే వారు లేకుంటే ఎలాంటి షరతులు లేకుండా వారు సూచించిన వారికి ఇవ్వాలని తెలిపారు. గని పరిధిలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు సీఎస్ఆర్ ఫండ్ కింద ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, నిర్వాసితులు కేసారపు చంద్రయ్య, రామిడి గట్టయ్య, ఆర్ని సత్యనారయణ, రావుల అంజనేయులు, ఇందారపు ప్రభాకర్, బొబ్బిలి రాజు, వార్డు సభ్యుడు కుంట సదానందం తదితరులు పాల్గొన్నారు.



పీఆర్ఓకు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

భూపాలపల్లి రూరల్: ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలైన సంఘటన భూపాలపల్లి మండలంలోని వజినపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన మోటపోతుల రాజు విద్యుత్ సామగ్రిని తీసుకెళ్లె ట్రాక్టర్‌కు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో వజినపల్లి నుంచి నేరేడుపల్లి అమ్లేట్ విలేజ్ కొత్తపల్లికి విద్యుత్ పోల్స్‌ను ట్రాక్టర్‌లో తీసుకెళ్తుండగా వజినపల్లి గ్రామ శివారున ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ రాజుకు తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.



108 వాహనంలో క్షతగాత్రుడు

చెక్కు అందజేత

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన తాళ్ల విద్యాన్స్‌రెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. దీంతో ఆర్థిక సాయం కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.46,500 విలువగల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును కాంగ్రెస్‌పార్టీ నాయకులు కామిడి శ్రీనివాసరెడ్డి, మంగాయి లక్ష్మణ్, అరుణ్ గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

టేకుమట్ల/రేగొండ: గ్రామాల్లో చైన్ స్నాచింగ్ దొంగలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని టేకుమట్ల, రేగొండ ఎస్సైలు చల్ల రాజు, శ్రీకాంత్‌రెడ్డిలు గురువారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు శుభ కార్యక్రమాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాలని, ఒంటరి మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడుతారన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



సాంబయ్య(ఫైల్)

వెంకటాపురం(ఎం): రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన మండలంలోని లక్ష్మీదేవిపేటకు చెందిన వ్యక్తి చికిత్స పొందుతూ.. బుధవారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. ఈ నెల 11న బంధువుల ఇంటికి వెళ్లిన కేతిరి సాంబయ్య(30) అదే రోజు గొర్లవీడు క్రాస్ వద్ద కాలినడకన రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే వరంగల్‌లోని ఓ ప్రైవేట్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. కాగా సాంబయ్య కుటుంబ సభ్యులు అతడి నేత్రాలను దానం చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.